క్లుప్తంగా

జాతీయస్థాయి ఎస్‌జీఎఫ్ పోటీలకు ఎంపిక


క్రీడాకారుడు ధీరజ్

కర్నూలు (టౌన్): జాతీయ స్థాయి స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ హాకీ పోటీలకు కర్నూలు నగరానికి చెందిన ధీరజ్ ఎంపిక య్యాడు. ఈనెల 16 నుంచి 18వ తేదీ వరకు కాకినాడలో నిర్వహించిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అంతర్ జిల్లాల హాకీ పోటీల్లో పాల్గొని రాష్ట్ర జట్టుకు ఎంపికైనట్లు ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి హర్షవర్ధన్ మంగళవారం ప్రక టించారు. నారాయణ జూనియర్ కళాశాలలో చదువుకుంటున్న ఈ విద్యార్థి వచ్చే నెల రాంచీ పట్టణంలో నిర్వహించనున్న జాతీయస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ హాకీ పోటీల్లో పాల్గొననున్నట్లు వెల్లడించారు.

14 మందిపై డ్రంకెన్ డ్రైవ్ కేసులు


డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు చేస్తున్న పోలీసులు

కర్నూలు (అగ్రికల్చర్): మద్యం తాగి వాహ నాలు నడుపుతున్న 14 మందిపై పోలీసులు కేసులు నమోదు చేశారు. జిల్లా ఎస్పీ బిందుమా ధవ్ ఆదేశాల మేరకు మంగళవారం సాయం త్రం కర్నూలు ట్రాఫిక్ సీఐ ఎస్.మన్సూరుద్దీన్ ఆధ్వర్యంలో సి.క్యాంప్ సెంటర్ సమీపంలో డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. పలువురు వాహనదారులను నిలిపి బ్రీత్ అనలైజర్‌తో పరి శీలన జరిపారు. అందులో 14 మంది మద్యం తాగి వాహనాలు నడుపుతున్నట్లు తేలింది. ద్వి చక్ర వాహనాలకు సంబంధించి 7, ఆటోలు 3, టాటా మ్యాజిక్ 1, కార్లు 3 మొత్తంగా 14 మం దిపై డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదు చేసినట్లు ఆయన వెల్లడించారు. పట్టుబడిని వారిని కోర్టులో హాజరుపరుస్తామని సీఐ తెలిపారు.

సీసీ రోడ్డు పనుల పరిశీలన

కర్నూలు(రూరల్) : మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో నిర్మిస్తున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులను క్వాలిటీ కంట్రోల్ డీఈ రవీంద్రరెడ్డి మంగళవారం పరిశీలించారు. బి.తాండ్రపాడు, బావాపురం, జి.సింగవరం గ్రామలలో మం డల ఇంజినీరింగ్ అధికారి ముక్తార్ బాషా, ఏఈ విజయభాస్కర్‌తో కలిసి పర్యటించారు. రోడ్డు నిర్మాణ పనులు పరిశీలించి నాణ్యత ప్రమాణాలను పాటించాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు.

అతిగా యాంటీబయాటిక్ మందులు వాడొద్దు

● కేఎంసీ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.చిట్టినరసమ్మ

కర్నూలు (హాస్పిటల్): ప్రతి చిన్న ఆరోగ్య సమస్యకు యాంటిబయాటిక్స్ వాడకం మానుకోవాలని కర్నూలు మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.చిట్టినరసమ్మ చెప్పారు. కర్నూలు మెడికల్ కళాశాలలోని మైక్రో బయాలజీ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో మంగళ వారం యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్ అవ గాహన వారం సందర్భంగా రెండవ సంవ త్సరం ఎంబీబీఎస్ విద్యార్థులు పోస్టర్ ప్రెజెం టేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సం దర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విపరీతంగా యాంటీ మైక్రోబియల్ మందులు వాడకం పెర గడం వల్ల రెసిస్టెన్స్ ఏర్పడి అవి పనిచేయకుం డా పోతున్నాయని అన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన పోస్టర్లను తిలకించి ఆమె ప్రశం సించారు. కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె.వెంకటేశ్వర్లు, మైక్రో బయాలజీ హెచ్‌ఓడీ డాక్టర్ రేణుకాదేవి, కమ్యూనిటీ మెడిసిన్ హెచ్‌ఓడీ డాక్టర్ సుధాకు మారి, ప్రొఫెసర్ డాక్టర్ నాగజ్యోతి, అసోసి యేట్ ప్రొఫెసర్ డాక్టర్ విజయలక్ష్మి, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ శరణ్య పాల్గొన్నారు.

విష్ణు వాహన్ కేర్‌పై కేసు

కర్నూలు (అగ్రికల్చర్): కర్నూలు నాలుగో పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఆటోనగర్‌కు చెందిన విష్ణు వాహన్ కేర్ నిర్వాహకులపై కేసు నమోదయ్యింది. టెలికాంనగర్‌కు చెందిన నసీ రుద్దీన్ అనే వ్యక్తి గత ఏడాది కారు రిపేరీ కోసం విష్ణు వాహన్ కేర్‌కు తీసుకెళ్లాడు. కారును రిపేరు చేసేందుకు రూ.2 లక్షల విలువైన మెటీ రియల్ కూడా కొని ఇచ్చారు. అయితే విష్ణు వాహన్ కేర్ నిర్వాహకులైన కృష్ణమోహన్, వేణు కారును రిపేరు చేయకుండా నిర్లక్ష్యం చేశారు. వీరి నిర్లక్ష్యం వల్ల తనకు రావలసిన బీమా సొమ్ము అందలేదని, దీంతో తీవ్రంగా నష్టపోవాల్సి వచ్చిందని మంగళవారం నాలుగో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు మేరకు పోలీసులు విష్ణు వాహన్ కేర్ నిర్వాహకులపై కేసు నమోదు చేసుకుని విచారణ చేస్తున్నారు.


గంగమ్మకు వెండి కిరీటం

పత్తికొండ(తుగ్గలి): మండల పరిధిలోని రామ చంద్రాపురంలో వెలసిన గంగమ్మ దేవతకు గ్రామానికి చెందిన కూరగాయల మండి యజమాని మేడ బాలిమి రమేష్, శ్రీ కళ కుటుం బ సభ్యులు వెండి కిరీటాన్ని బహూకరించారు. రూ.65వేలతో వెండితో తయారు చేయించిన నాగపడగ కిరీటం మంగళవారం ఆలయ అర్చ కులకు నాగరాజుకు అందజేశారు. ఈ సంద ర్భంగా దాతలకు ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం, ప్రత్యేక పూజలు చేయించి, అర్చకులు ఆశీర్వచనం చేశారు. కార్యక్రమంలో పత్తిపాటి ప్రకాష్, ప్రసన్నలక్ష్మి పాల్గొన్నారు.

శ్వాస అందక నరకం

- మూసుకుపోతున్న శ్వాసనాళాలు
- పెరుగుతున్న సీఓపీడీ బాధితులు
- గాలి, కాలుష్యం, దుమ్ము, ధూళి కారణాలు
- నేడు ప్రపంచ సీఓపీడీ డే





కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల ఊపిరితిత్తుల విభాగంలో చికిత్స పొందుతున్న రోగులు, సీఓపీడీకి గురైన ఊపిరితిత్తుల నమూనా

కర్నూలు(హాస్పిటల్): అందరూ హాయిగా ఊపిరి పీల్చుకుంటారు. కానీ వారు మాత్రం ఊపిరి తీసుకోవడానికి ప్రతిక్షణం నరకం చూస్తారు. కొద్దిదూరం కూడా నడవలేరు. ఏ చిన్న పనీ చేయ లేరు. ఊపిరి తీసుకోవాలంటే నరకయాతన అనుభ వించాల్సి వస్తుంది. చలికాలం వచ్చిందంటే చాలు వీరిలో వణుకు పుడుతుంది. వీరి ఊపిరితిత్తుల్లోని శ్వాస నాళాలు మూసుకుపోయి శ్వాస తీసుకోవ డానికి తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుంది. దీనినే వైద్య పరిభాషలో క్రానిక్ అబ్‌స్ట్రక్టిక్ పల్మనరీ డిసీజ్ (సీఓపీడీ)గా పేర్కొంటారు. ఈ వ్యాధిపై అవగా హన కల్పించేందుకు ప్రతి సంవత్సరం నవంబర్ మూడో బుధవారం ప్రపంచ సీఓపీడీ దినోత్సవం నిర్వహిస్తున్నారు.

అభివృద్ధి చెందిన దేశాల్లో సీఓపీడీ ప్రజలను తీవ్రం గా వేధిస్తోందని వైద్యులు చెబుతుంటారు. ప్రపం చంలో మరణాలకు మూడవ కారణంగా ఈ వ్యాధి ని పేర్కొంటారు. ఈ వ్యాధితో ఇబ్బంది పడేవారు నిత్యం నరకాన్ని చూస్తుంటారు. కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలోని ఊపిరితిత్తుల చికిత్స విభా గానికి ప్రతిరోజూ 70 నుంచి 80 మంది ఓపీ చికి త్సకు వస్తుంటారు. ఇందులో 40 మంది సీఓపీడీ బాధితులే ఉంటున్నారు. వార్డులో ఉన్న వారిలో కనీసం 10 మంది ఈ వ్యాధి పీడితులు చికిత్స అం దుకుంటుంటారు. వీరు గాకుండా ప్రైవేటు ఆసు పత్రులు, క్లినిక్‌లలో జనరల్ ఫిజీషియన్లు, పల్మనా లజిస్టుల వద్దకు వెళ్లే వారు ప్రతి నెలా మరో 25 వేల మంది ఉంటున్నారు. మొత్తంగా ప్రతి నెలా సగ టున 40 వేల మంది రోగులు సీఓపీడీతో వైద్యుల వద్ద చికిత్స అందుకుంటున్నట్లు అంచనా. భవిష్య త్‌లో సీఓపీడీ బాధితుల సంఖ్య మరింత పెరిగే అవ కాశం ఉందని వైద్యులు చెబుతున్నారు.

సీఓపీడీ అంటే..

క్రానిక్ అబ్‌స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్ (సీఓపీడీ) అనేది శ్వాసనాళాలు, ఊపిరితిత్తుల నుంచి వాయు ప్రసర ణకు ఆటంకం కలిగిస్తుంది. అలాగే ఊపిరితిత్తుల పరేన్చైమా (అల్వియోలీ), రక్తనాళాల నాశనం /నష్టంను కలిగిస్తుంది. ఊపిరితిత్తులు కాలక్రమేణా మరింత దెబ్బతినడంతో, శ్వాస తీసుకోవడం కష్టమ వుతుంది. సీఓపీడీ అనే పదం దీర్ఘకాలిక బ్రాంకైటిస్ (బ్రాంకైటిస్ ట్యూబ్స్‌లో వాపు), ఎంఫిసిమో (గాలి సంచులకు నష్టం) కూడా కలిగి ఉంటుంది.

ప్రభుత్వ ఆసుపత్రిలో 50 శాతం వారే..



కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలోని ఊపిరితిత్తుల విభాగానికి వచ్చే వారిలో 50 శాతం మంది సీఓపీడీ బాధితులు ఉంటున్నారు. చలికా లంలో ఇంకా ఎక్కువ కేసులు వస్తాయి. ఈ విభాగం తో పాటు మరికొందరు చిన్నపిల్లల విభాగం, గైన కాలజీ విభాగంలో కూడా చికిత్స పొందుతున్నారు. వీరు ఇన్‌ఫెక్షన్ ఎక్కువ గాకుండా ఇన్‌ఫ్లూయింజా, నీమోకోకల్ వ్యాక్సిన్లు వేయించుకోవా లి. వార్డులో వీరికి ఇన్‌హేలర్లు, నెబులైజర్లు, ఆక్సిజన్ థెరపీ, మందులు, వెంటిలేటర్ సదుపాయాలు ఏర్పాటు చేశాం. –డాక్టర్ ఏఎస్.శ్రీకాంత్, ఊపిరితిత్తుల విభాగాధిపతి, జీజీహెచ్, కర్నూలు

సీఓపీడీ దీర్ఘకాలిక శ్వాసకోశ వ్యాధి



సీఓపీడీ దీర్ఘకాలిక శ్వాసకోశ వ్యాధి. ఈ వ్యాధి నిర్ధారణకు స్పైరోమెట్రీ పరీక్ష చేయించాలి. ఊపిరితి త్తుల్లో వాపు, కఫంతో శ్వాసనాళాలు మూసుకుపోవడం లేదా దెబ్బతినడం వల్ల శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఏర్పడి దీర్ఘకాలంగా దగ్గు, గురక లక్షణాలు ఉంటాయి. ధూమపానం, వాయు కాలుష్యం దీనికి ప్రధాన కారణం. కొన్నిసార్లు ఇంటి వద్ద కూడా ఆక్సిజన్ ఏర్పాటు చేసుకోవాల్సిన పరిస్థితి ఉంటుంది. కొందరికి ఊపిరి తిత్తులు పెద్దగా మారి ఒత్తుకోవడం వల్ల గుండె పరిమాణం కూడా పెరిగి హార్ట్ ఫెయిల్యూర్ అయ్యే ప్రమాదం ఉంది. వైద్యుల సూచన మేరకు మందులు వాడుతూ ఉండాలి. – డాక్టర్ సువర్ణలక్ష్మి కల్లి, పల్మనాలజిస్టు, కర్నూలు

ఎవరికి వస్తుంది

- ధూమపానం, వాయు కాలుష్యం వల్ల, బయో మాస్ ఫ్యూయల్ ఎక్స్‌పోజర్ బాధితులకు, సేంద్రియ, అకర్బన ధూళి, రసాయన, పొగ బారిన పడేవారికి ఈ వ్యాధి వచ్చేందుకు అవకాశం ఉంటుంది.

వ్యాధి లక్షణాలు

- దగ్గు రావడం, శ్వాస ఆడకపోవడం, పిల్లి కూతలు, ఛాతి బిగుసుకుపోవడం, అలసట

నివారణ మార్గాలు

- ధూమపానం చేస్తున్నట్లయితే వెంటనే మానేయాలి
- కాలుష్యం, దుమ్ము, వాయువులు, ఆవిరి, పొగకు దూరంగా ఉండాలి
- ప్రతిరోజూ వ్యాయామం చేయాలి
- మీ వయస్సు, ప్రమాద కారకాలపై ఆధార పడి తీవ్రమైన ఇన్‌ఫెక్షన్లను నివారించేందుకు ఇన్‌ఫ్లూయెంజా, న్యూమోకాకల్ వ్యాక్సిన్‌తో టీకాలు వేయించుకోవడం అవసరం.

22న ఆర్చరీ ఎంపిక పోటీలు

కర్నూలు (టౌన్): స్థానిక స్పోర్ట్స్ అథారిటీ ఔట్‌డోర్ స్టేడియంలో ఈనెల 22వ తేదీన ఆర్చెరీ జిల్లాస్థాయి స్త్రీ, పురుషుల టోర్నమెంట్ కమ్ ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా ఆర్చరీ సంఘం కార్య దర్శి కే.నాగరత్నమయ్య మంగళవారం ఒక ప్రకట నలో తెలిపారు. జిల్లాస్థాయిలో ప్రతిభ కనబరచిన క్రీడాకారులు వచ్చే నెల 2 నుంచి 4వ తేదీ వరకు విజయవాడలో నిర్వహించే రాష్ట్రస్థాయి ఆర్చరీ పోటీల్లో పాల్గొంటారని వెల్లడించారు.

ఆట్యా–పాట్యా ఎంపిక పోటీలు

ఈనెల 22వ తేదీ స్థానిక స్పోర్ట్స్ అథారిటీ ఔట్‌డోర్ స్టేడియంలో జిల్లాస్థాయి ఆట్యా–పాట్యా టోర్న మెంటు కమ్ ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా ఆట్యా–పాట్యా సంఘం కార్యదర్శి బాల పవన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎం పికైన క్రీడాకారులు ఈ నెల 30 నుంచి వచ్చే నెల 1వ తేదీ వరకు పశ్చిమగోదావరి జిల్లా భీమవరం లో నిర్వహించే రాష్ట్రస్థాయి ఆట్యా–పాట్యా పోటీల్లో పాల్గొంటారని వెల్లడించారు. వివరాలకు 93938 55460 సెల్ నంబర్‌ను సంప్రదించాలన్నారు

నేడు విద్యుత్ కోతలు

కర్నూలు న్యూసిటీ: విద్యుత్‌లైన్ల మరమ్మతులు, నిర్వహణలో భాగంగా నగరంలో బుధవారం విద్యుత్ కోతలు విధించనున్నట్లు ఈఈ శేషాద్రి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక కోడుమూరు రోడ్డు, ఎన్‌టీఆర్ బిల్డింగ్‌లు, ఆటోన గర్ పరిధిలోని కాలనీలలో ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అం తరాయం కలుగుతుందని వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఘనంగా పురుషుల దినోత్సవం

కర్నూలు(హాస్పిటల్): జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో మంగళవారం ఉద్యోగులు అంతర్జా తీయ పురుషుల దినోత్సవాన్ని నిర్వహించారు. డీఐఓ డాక్టర్ నాగప్రసాద్ చేతుల మీదుగా కేక్ కట్ చేయించారు. పురుష ఉద్యోగులకు మహిళా ఉద్యోగి నులు శుభాకాంక్షలు తెలిపారు. మహిళలతో పాటు పురుషులకూ కొన్ని హక్కులు ఉన్నాయని, వారికి స్వేచ్ఛ, స్వాతంత్ర్యం కావాలని విజ్ఞప్తి చేశారు. ఏఓ అరుణ, ఎస్‌ఓ హేమసుందరం, డెమో శ్రీనివాసులు శెట్టి, హెచ్‌ఈఓ పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

స్ఫూర్తిప్రదాత ఝాన్సీ లక్ష్మీబాయి




బైక్ ర్యాలీలో మాతృశక్తి, దుర్గా వాహిని సభ్యులు, కొండారెడ్డి బురుజు వద్ద యువతుల విన్యాసం

కర్నూలు కల్చరల్: వీరనారి ఝాన్సీ లక్ష్మీబాయి స్ఫూర్తిప్రదాత అని విశ్రాంత ప్రిన్సిపాల్ పార్వతి అన్నారు. వీహెచ్‌పీ, దుర్గావాహిని మాతృ శక్తి ఆధ్వ ర్యంలో మంగళవారం ఝాన్సీ లక్ష్మీబాయి జయం తిని ఘనంగా నిర్వహించారు. వినాయక ఘాట్‌లోని సత్యనారాయణ స్వామి ఆలయం నుం చి ఓల్డ్‌సిటీలోని సంస్కృత పాఠశాల వరకు మహిళ లచే భారీ ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో భరతమాత, ఝాన్సీ లక్ష్మీబాయి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పార్వతి మాట్లాడుతూ.. దేశానికి వీరోచిత మహి ళగా ఆదర్శప్రాయంగా నిలిచిన ఝాన్సీ లక్ష్మీ బాయిని స్మరించుకునేందుకు ఆమె జయంతిని నిర్వహించుకోవడం అభినందనీయమన్నారు. స్త్రీలు మానసికంగా, శారీరకంగా ధృఢంగా ఉండాల న్నారు. మాతృశక్తి జిల్లా కన్వీనర్ జంపాల రాధిక మాట్లాడుతూ.. జనవరి 5న జరగబోయే హైందవ శంఖారావంలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం కొండారెడ్డి బురుజు వద్ద మహిళలు వివిధ సాహస విన్యాసాలు ప్రదర్శిం చారు. దుర్గావాహిని జిల్లా కన్వీనర్ ఈపూరి లక్ష్మి, కో–కన్వీనర్ నీలి సింధూర, శ్రీవాణి తదితరులు పాల్గొన్నారు.

బస్‌స్టాప్ ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలి


బస్‌స్టాప్‌ను ఆక్రమించి బంకులు వేసిన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న ఏఐవైఎఫ్ నాయకులు

కర్నూలు(సెంట్రల్): నగరంలోని సీక్యాంపు బస్‌స్టా ప్‌ను ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు కె.శ్రీనివాసులు డిమాండ్ చేశారు. మంగ ళవారం ఏఐవైఎఫ్ నాయకులు బస్‌స్టాప్‌ను ఆక్ర మించి బంకులు వేసిన ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కర్నూలు నగరంలో నిత్యం రద్దీగా ఉండే సీక్యాంపు సర్కిల్ బస్‌స్టాప్‌ను కొందరు అధికార పార్టీ నాయకులు మునిసిపాలిటీ అనుమతి లేకుండా ఆక్రమించి అక్ర మంగా బంకులు వేయడం అన్యాయమన్నారు. ఈ బస్‌స్టాప్ నుంచి నిత్యం వేలాది మంది ప్రయాణి కులు నంద్యాల, ఆత్మకూరు వైపు వెళ్తుంటారని, ఇక్కడి సమీపంలో మహిళల టాయిలెట్లు ఉన్న ప్రాంతాన్ని కూడా అక్రమార్కులు ఆక్రమించి బం కులు వేయడం దారుణమని మండిపడ్డారు.ముని సిపల్ అధికారులు చర్యలు చేపట్టి బస్‌స్టాప్ ఆక్ర మణలను అరికట్టాలని, లేకపోతే ప్రజా పోరాటా లకు దిగుతామని స్పష్టంచేశారు. నాయకులు కృష్ణ, చంటి, రమేష్ ఉన్నారు.

జయప్రదం చేయండి



మాట్లాడుతున్న కె.ప్రభాకరరెడ్డి

కర్నూలు(సెంట్రల్): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులు, కార్మికులకు వ్యతిరేకంగా అవలంభిస్తున్న చర్యలను ఖండిస్తూ నవంబర్ 26వ తేదీన నిర్వహిం చే మహాప్రదర్శనలు, ధర్నాలు, రాస్తారోకోలను జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్‌దేశాయ్ పిలుపునిచ్చారు. మంగళవారం సుర్జీత్ భవన్‌లో జరిగిన ఓల్డ్‌సిటీ సీఐటీయూ నగర కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కేం ద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం రైతులు, కార్మికుల కడుపు కొడుతుందని విమర్శిం చారు. అన్నదాతకు మద్దత ధర లభించేలా చట్టం చేయాలని కోరితే తిరస్కరిస్తోందన్నారు. కార్మిక చట్టాలను రద్దు చేసి లేబర్ కోడ్‌లను తేవడంతో బానిసలుగా బతకాల్సి వస్తోందని వాపోయారు. ఈ క్రమంలో రైతులు, కార్మికుల హక్కుల కోసం పోరాటాల్లో భాగంగా నవంబర్ 26వ తేదీన అన్ని జిల్లా, మండల కేంద్రాల్లో మహాప్రదర్శనలు, ధర్నాలు, రాస్తారోకోలు చేపట్టాలని పిలుపుని చ్చారు. జిల్లా కేంద్రంలో ఉదయం 10 గంటలకు కలెక్టరేట్‌ను ముట్టడించనున్నట్లు చెప్పారు. నాయ కులు విజయ, రామాంజనేయులు పాల్గొన్నారు.

ఉరుకుందను ఆదర్శంగా తీర్చిదిద్దుదాం


మాట్లాడుతున్న డిప్యూటీ కమిషనర్ విజయరాజు

కౌతాళం: రాష్ట్రంలో ప్రసిద్ధి చెందిన ఉరుకుంద ఈరన్న స్వామి దేవాలయాన్ని రాష్ట్రంలోనే ప్రముఖ ఆలయంగా తీర్చిదిద్దుదాం అని ఆలయ ఈఓ, డిప్యూటీ కమిషనర్ విజయరాజు అన్నారు. మంగళ వారం ఆయన మాట్లాడుతూ.. ఈరన్నస్వామి దర్శ నానికి వచ్చే భక్తుల కోసం ప్రత్యేక కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు. శైవ, వైష్ణవ సంప్ర దాయాలు కలిగిన అరుదైన దేవాలయాలలో ఉరుకుంద ఆలయం కూడా ఒకటి కావడం గమ నార్హమన్నారు. రాజగోపురాలకు కలశాలు ప్రతిష్టిం చలేదని, ఆ కార్యక్రమాన్ని త్వరలోనే చేపట్టను న్నట్లు తెలిపారు. ముఖద్వార ప్రాకారం వద్ద గణనాథుని విగ్రహ ప్రతిష్టకు ప్రతిపాదనలు పం పామని చెప్పారు. అలాగే ఆలయ ప్రాంగణంలో ధ్వజస్తంభం, అభిషేక మండపం, స్వామి వారి ప్రసాదం తయారీకి పాకశాల, ఈశాన్యంలో యాగ శాల, నవగ్రహ మండపం, దాతల భవనం, స్వామి వారి ఆశీస్సుల భవనం, ప్రాకారం చుట్టూ మాఢవిధి, మండపం నిర్మాణం, బసవన్న దేవా లయ పునః నిర్మాణం, ఆంజనేయస్వామి దేవా లయ పునః నిర్మాణం, నిత్య అన్నదాన కాంప్లెక్స్ నిర్మాణం, పరిపాలన భవనం నిర్మాణం లాంటి అభివృద్ధి పనులు పూర్తి చేయాలనే లక్ష్యంగా పెట్టు కున్నట్లు వివరించారు. అలాగే ఆలయం సమీపం లో ఫ్లడ్‌లైట్‌ల ఏర్పాటు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు, విద్యుదీకరణ పనులు కూడా త్వరలోనే ప్రారంభిస్తామని చెప్పారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

కర్నూలు(హాస్పిటల్): సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వీఆర్ హాస్పి టల్ అధినేత డాక్టర్ సి.వాసురెడ్డి, డాక్టర్ వినూ షారెడ్డి చెప్పారు. మంగళవారం స్థానిక ధర్మపే టలో వీఆర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. హాజరైన వారికి వైద్యప రీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అంద జేశారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడు తూ.. వర్షాకాలం ముగిసి శీతాకాలం ప్రారంభ మయ్యే వైరస్‌లు విజృంభిస్తాయన్నారు. ఈ సీజ న్‌లో దగ్గు, జలుబు, జ్వరంతో పాలు అలర్జీలు, చర్మవ్యాధులు ఎక్కువగా వేధిస్తాయని చెప్పా రు. శీతల గాలులకు గురిగాకుండా తగిన జాగ్ర త్తలు తీసుకోవాలని, దీర్ఘకాలిక జబ్బులున్న వారు వైద్యుల సూచన మేరకు క్రమం తప్పకుం డా మందులు వాడాలని సూచించారు.

ఇందిరమ్మకు ఘన నివాళి

కర్నూలు(సెంట్రల్): మాజీ ప్రధాని ఇందిరాగాం ధీ జయంతి పురస్కరించుకొని డీసీసీ అధ్యక్షుడు పి.మురళీకృష్ణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యా లయంలో ఆమె చిత్రపటానికి నివాళులర్పించా రు. అనంతరం రాజ్‌విహార్ సెంటర్‌లోని ఆమె కాంస్య విగ్రహానికి పూలమాల వేశారు. మాజీ ఎమ్మెల్సీ ఎం.సుధాకరబాబు, సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ జిలానీ తదితరులు పాల్గొన్నారు.

బర్త్ సర్టిఫికెట్లు మంజూరు చేయాలి

కర్నూలు(సెంట్రల్): పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అపార్ ఐడీ నమోదు చేసేందుకు స్కూలు రికార్డులు, ఆధార్‌తోపాటు జనన ధ్రువీకరణ పత్రం తదితర అన్నింటిలోనూ ఒకే విధంగా వివరాలు ఉండాలన్న నిబంధనతో తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వై.నగేష్ మంగళవారం ఓ ప్రకటనలో ఆవేదన వ్యక్తంచే శారు. ఈ క్రమంలోఆధార్‌లో మార్పులు, చేర్పులు చేసుకోవాలంటే బర్త్ సర్టిఫికెట్ పొం దాల్సి ఉందని, అయితే లేట్ బర్త్ సర్టిఫికెట్‌ను పొందేందుకు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోందని వాపోయారు. అధికారులకు డబ్బు లు చెల్లించనిదే పనులు జరగడం లేదని, ఈ క్రమంలో ప్రభుత్వమే లేట్‌బర్త్ సర్టిఫికెట్లు మం జూరు చేసేలా బాధ్యత తీసుకోవాలని కోరారు.

పనుల్లో నాణ్యత పాటించాలి


మారుతీనగర్‌లో అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న కమిషనర్ రవీంద్రబాబు

కర్నూలు (టౌన్): నగరపాలక సంస్థ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమా ణాలు తప్పనిసరిగా పాటించాలని కమిషనర్ ఎస్.రవీంద్రబాబు ఆదేశించారు. మంగళవారం స్థానిక నంద్యాల చెక్‌పోస్టు సమీపంలోని మారు తీనగర్‌లో రూ.50 లక్షలతో నిర్మిస్తున్న సీసీ రహదారి పనులను కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పనులు నాసిరకంగా ఉంటే సంబంధిత వ్యక్తు లపై చర్యలు తప్పవన్నారు. ప్రజాధనం వృథా చేస్తే సహించేది లేదన్నారు. అలాగే స్థానికంగా మారుతినగర్, హౌసింగ్ బోర్డు కాలనీ వాసులు మురుగు కాల్వలను ప్రధాన డ్రైనేజీకి అనుసం ధానం చేయాలని కమిషనర్‌కు విన్నవించారు. స్పందించిన కమిషనర్ ప్రతిపాదనలు తయా రు చేయాలని ఇంజినీర్లను ఆదేశించారు. ఏఈ భార్గవి, ఎమినిటీస్ కార్యదర్శి రవి ఉన్నారు.

క్రీడలతో సంపూర్ణ ఆరోగ్యం


విజేతలకు మెడల్స్ బహూకరించిన అదనపు కమిషనర్ ఆర్‌జీవీ కృష్ణ

కర్నూలు (టౌన్): క్రీడలతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని, విద్యార్థినీ, విద్యార్థులు ప్రతిరోజు కొంత సమయాన్ని క్రీడలకు కేటాయించాలని నగర పాలక అదనపు కమిషనర్ ఆర్‌జీవీ కృష్ణ సూచిం చారు. మంగళవారం స్థానిక నంద్యాల చెక్‌పోస్టు సమీపంలోని కేంద్రీయ విద్యాలయ సంస్థలో క్రీడా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా అద నపు కమిషనర్ మాట్లాడుతూ.. విద్యార్థి దశలో క్రీడలు అవసరమన్నారు. శారీరక ధృఢత్వంతో పాటు మానసిక ఆరోగ్యానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయన్నారు. ప్రిన్సిపల్ పాయల్ ప్రియ దర్శిని మాట్లాడుతూ.. వార్షిక క్రీడా దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులకు ఖోఖో, వాలీబాల్, బాస్కెట్‌బాల్, టగ్ ఆఫ్ వార్, 50 మీటర్ల పరుగు పందెం పోటీలు నిర్వహించామన్నారు. పీఈటీలు బాదల్, వజ్రా రాజు పాల్గొన్నారు.

మహిళా శక్తి సంఘటితం కావాలి


సన్మానం అందుకున్న ప్రముఖులు


ఆకట్టుకున్న నృత్య ప్రదర్శన

కర్నూలు కల్చరల్: మహిళా శక్తి సంఘటితం కావాలని గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ చంద్రో ఖర కల్కూర అన్నారు. జిల్లా కే ంద్ర గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా ఆరవ రోజు మంళవారం ఝాన్సీ లక్ష్మీబాయి, ఇందిరాగాంధీ జయంతులను పురస్కరించుకొని మహిళా దినోత్స వాన్ని నిర్వహించారు. పలువురు ప్రముఖ మహిళ లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చం ద్రోఖర కల్కూర మాట్లాడుతూ.. సమాజంలో స్త్రీ తన కాళ్లపై తాను నిలబడేలా విద్య, ఆరోగ్యం అం దించాలన్నారు. అనంతరం సిస్టర్ స్టానిస్లాస్ పాఠ శాల విద్యార్థుల నృత్యాలు అలరించాయి. జిల్లా కేం ద్ర గ్రంథాలయ సంస్థ డిప్యూటీ సెక్రటరీ పెద్దక్క అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో న్యాయవాది హేమలత, స్టేట్ బీసీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సం జీవలక్ష్మి, కార్పొరేటర్ పద్మలతా రెడ్డి, ఇన్‌కంట్యాక్స్ అధికారి స్టెల్లా, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సత్యసాయిబాబా జయంతి


సామూహిక హారతులు ఇస్తున్న మహిళలు

కర్నూలు కల్చరల్: భగవాన్ పుట్టపర్తి సత్యసాయి బాబా జయంతి వేడుకలను పురస్కరించుకొని మం గళవారం స్థానిక నెహ్రూనగర్‌లోని సత్యసాయి మం దిరంలో మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహిం చారు. సత్యసాయి సేవా ట్రస్ట్ సభ్యులు, మహిళా భక్తులు సాయి చిత్రపటం, కలశ యాత్ర నిర్వహిం చారు. ఓంకార నాదంతో ప్రత్యేక పూజలు, ప్రార్థ నలు ప్రారంభమయ్యాయి. సాయి భక్తులు భజనలు చేశారు. విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వ హించి విజేతలకు బహుమతులు అందజేశారు. సాయి సేవా ట్రస్ట్ జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి, కన్వీ నర్ మాకా అశోక్‌కుమార్, మాజీ అధ్యక్షుడు సాయి బాబా, మహిళా విభాగం అధ్యక్షులు సరోజ, సభ్యులు, సాయి భక్తులు పాల్గొన్నారు.

మంత్రాలయంలో జబర్దస్త్ టీం సభ్యులు

మంత్రాలయం: మండల కేంద్రంలోని టీటీడీ కల్యాణ మండపంలో మంత్రాలయం సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య కుమార్తె వైష్ణవి, ఆంజినేయ నూతన దంపతుల రిసెప్షన్ కార్యక్రమం నిర్వహిం చారు. కార్యక్రమానికి జబర్దస్త్ టీం సభ్యులు గడ్డం నవీన్, చిట్టిబాబు మోహన్ తో పాటు మరి కొంత మంది హాజరై నూతన వధూవరులను ఆశీర్వాదిం చారు. అనంతరం గ్రామ దేవత మంచాలమ్మ., శ్రీ రాఘవేంద్రస్వామి మూలబృందావనానికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు.

యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

కర్నూలు సిటీ: యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎక్సైజ్ సీఐ రాజేంద్ర ప్రసాద్ సూచించారు. మంగళవారం డాక్టర్స్ కాలనీలోని ప్రభుత్వ పురుషుల డిగ్రీ కాలేజీలో యువజన సర్వీ సుల శాఖ–సెట్కూరు ఆధ్వర్యంలో మత్తు పదార్థాల వినియోగం–వాటి అనర్థాలు, మహిళలపై లైంగిక వేధింపులు, మహిళలు, బాలి కల అక్రమ రవాణా, ఈవ్ టీజింగ్, సైబర్ క్రైమ్ తదితర అంశా లపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉం డాలని, జీవితంలో ఉన్నత లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకుసా గాలన్నారు. మహిళా పోలీసు స్టేషన్ ఎస్ఐ రమణారావు, ఏఎస్ఐ, వన్ స్టెప్ సెంటర్ ప్రతినిధి సలీం బాషా మాట్లాడారు. బాలికలు, మహిళలు సోషల్ మీడియాలో ఫొటోలను అప్‌లోడ్ చేయరాదని, వాటిని మార్ఫింగ్ చేసి బ్లాక్‌మెయిల్ చేసే అవకాశం ఉంటుంద న్నారు. ఇలాంటి ఘటనలు ఎదురైతే పోలీసులకు ఫిర్యాదు చేయా లన్నారు. సైబర్ నేరాలపై ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 181, 1098, 1930 టోల్‌ఫ్రీ నంబర్లకు ఫోన్ చేయాలని సూచిం చారు. కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఇందిరాశాంతి, వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.